షూటింగ్ చాంపియన్ సయ్యద్ మునావర్

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ(హెచ్‌సీయూ) వేదికగా జరిగిన స్పోర్ట్స్ ఫర్ ఆల్(ఎస్ఎఫ్ఏ) షూటింగ్ చాంపియన్‌షిప్‌లో యువ షూటర్ సయ్యద్ మునావర్ హుస్సేన్ 10మీటర్ల విభాగంలో స్వర్ణ పతకంతో మెరిశాడు.

ఏషియన్ ముక్తా సంస్థలకు టోకరా

బోగస్ బ్యాంక్ అకౌంట్లతో ఉద్యోగి మోసం

సినీ నిర్మాత ఫిర్యాదుతో ముగ్గురిపై కేసు

బంజారాహిల్స్, అక్టోబర్ 26: బోగస్ కంపెనీల పేర్లతో బ్యాంక్ అకౌంట్లను సృష్టించి.. ప్రముఖ సినీ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ సునీల్ నారంగ్‌కు చెందిన అకౌంట్‌నుంచి డబ్బులు కాజేసిన ఉద్యోగితో పాటు మరో ఇద్దరిపై జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో చీటింగ్ కేసు నమోదయింది. పోలీసుల వివరాల ప్రకారం..జూబ్లీహిల్స్ రోడ్ నం. 31లో ఏషియన్ ముక్తా ఏ-2 సంస్థ పేరుతో నిర్మాత సునీల్ నారంగ్ కార్యాలయం నడిపిస్తున్నారు. ఇందులో విశ్వనాథరెడ్డి అనే వ్యక్తి గత ఏడేళ్లుగా అకౌంటెంట్‌గా పనిచేస్తున్నాడు. కాగా.. గత కొన్నేళ్లుగా విశ్వనాథరెడ్డి.. తన భార్య సఫియా నసీర్, స్నేహితుడు శశాంక్‌తో కలిసి కొన్ని బోగస్ సంస్థల పేర్లతో బ్యాంక్ అకౌంట్లు తెరిచారు. హిందుస్థాన్ కోకాకోలా బెవరేజెస్, సాయి నైన్ ఎంటర్ ప్రైజెస్, తదితర పేర్లతో ఉన్న ఈ బ్యాంకు ఖాతాలకు పలు సంద ర్భాల్లో డబ్బులు పంపించారు. బోగస్ లెక్కలు చూపిస్తూ ఆయా సంస్థల పేర్ల మీదకు రూ.1.47కోట్ల మేర నిధులు పంపించినట్లు ఇటీవల నిర్వహించిన ఆడిట్‌లో తేలింది. ఏషియన్ సంస్థ సీఎఫ్‌వో రాజశేఖర్ యాదవ్, సీఈవో వరుణ్ మల్హోత్రా, మేనేజింగ్ పార్టనర్ సునీల్ నారంగ్ పేర్లతో చెక్కులు తీసుకుని డబ్బులు తమ ఖా తాల్లోకి మళ్లించినట్లు తేలింది. దీంతో తమ సంస్థను మోసం చేసిన విశ్వనాథరెడ్డితో పాటు సఫియా నసీర్, శశాంక్, తదితరులపై చర్యలు తీసుకోవాలంటూ నిర్మాత సునీల్ నారంగ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా..వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అద్దెకు ఇచ్చిన ఇల్లు కూల్చివేత

అడ్డుకునేందుకు జేసీ దివాకర్‌రెడ్డి వెళ్తే బెదిరింపులు

కేసు నమోదు చేసిన పోలీసులు

బంజారాహిల్స్,అక్టోబర్ 26: తమ వద్ద అద్దెకు తీసుకున్న ఇంటిని.. వేరొకరికి ఇచ్చే ప్రయత్నాల్లో భాగంగా కూల్చివేతలు చేప ట్టడంపై ప్రశ్నించేందుకు వెళ్లిన మాజీ మంత్రి జేసీ దివాకర్‌రెడ్డి, మేనేజర్‌లను బెదిరింపులకు గురిచేయడంతోపాటు దాడికి యత్నిం చారు. ఈ సంఘటన జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచే సుకున్నది. పోలీసుల వివరాల ప్రకారం.. మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత జేసీ దివాకర్‌రెడ్డికి జూబ్లీహిల్స్ రోడ్ నం.62లోని ప్లాట్ నంబర్ 1250లో ఉన్న ఇంటిని సాహితీ సంస్థ చైర్మన్ బూదా టి లక్ష్మీనారాయణకు 2020లో అద్దెకు ఇచ్చాడు. మూడేళ్ల గడువు ముగిసిన తర్వాత ఇంటిని ఖాళీ చేయాలని కోరగా.. బూదాటి కొడుకు సాత్విక్ మిష్టిక్ వెల్‌నెస్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో ఓ బోగస్ అగ్రిమెంట్‌ను సృష్టించి కోర్టులో కేసు వేశాడు. ఈ వ్యవహారంపై గతంలోనే సివిల్, క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇదిలా ఉండగా వారం రోజుల క్రితం జేసీ దివాకర్‌రెడ్డి తోపాటు అతడి మేనేజర్ జగదీశ్ యాదవ్‌లు ప్లాట్ నంబర్ 1250లో ఉన్న ఇంటి వద్దకు వెళ్లారు. అక్కడ ఉన్న ఇంటిని కూల్చేసి స్థలాన్ని చదును చేస్తున్నట్లు గుర్తించిన జేసీ షాక్‌కు గుర య్యారు. ఏడాది కాలంనుంచి అద్దె చెల్లించకపోవడంతో పాటు కోర్టులో తప్పుడు పత్రాలతో కేసులు వేశారని, తమ అనుమతి లే కుండా ఇంటిని ఎలా కూలుస్తారంటూ అక్కడున్న రాజీవ్ సాల్మ న్ అనే వ్యక్తిని ప్రశ్నించారు. దీంతో రాజీవ్ సాల్మన్‌తో పాటు ఇతర వ్యక్తులు జేసీ దివాకర్‌రెడ్డి, జగదీశ్ యాదవ్‌లను అక్కడినుంచి వెళ్లి పోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చ రించారు. ఇంటిని కూల్చిన ఫొటోలు తీసేందుకు యత్నించడాన్ని అడ్డుకున్నారు.ఈ స్థలాన్ని సినిమా వాళ్లకు అద్దెకు ఇచ్చారని, ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేసేందుకు యత్ని స్తున్నారంటూ జగదీశ్‌యాదవ్ శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

సీట్లు, ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ మోసం

బంజారాహిల్స్, అక్టోబర్ 26: మెడికల్, ఇంజినీరింగ్ సీట్లు, ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ నమ్మించి పలువురు బాధితుల నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేసిన మోసగాడిపై జూబ్లీహిల్స్ పోలీసులు చీటింగ్ కేసులు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. శ్రీన గర్ కాలనీలో రోహిత్ అనే వ్యక్తి ఆరునెలల క్రితం చెక్‌మేట్ కన్స ల్టెన్సీ పేరుతో కార్యాలయం ఏర్పాటు చేశాడు. విదేశాల్లో మెడిసిన్ సీట్లు, మేనేజ్‌మెంట్ కోటాలో ఇంజినీరింగ్ సీట్లు ఇప్పిస్తానంటూ నమ్మించి పలువురివద్దనుంచి లక్షలాది రూపాయలు వసూలు చేశా డు. అయితే నెలలు గడిచినా సీట్లు రాకపోవడంతో పాటు రోహిత్ బిచాణా ఎత్తేయడంతో శనివారం పలువురు బాధితులు పోలీసు లకు ఫిర్యాదులు చేశారు. రంగారెడ్డి నగర్‌కు చెందిన పరశురామ్ కుమార్తెకు ఈ కాలేజీలో మేనేజ్‌మెంట్ కోటా కింద సీటు ఇప్పిస్తా నంటూ రూ.12లక్షలు వసూలు చేసి మోసం చేశాడు. కృష్ణదేవరా యనగర్‌కు చెందిన పాగల నందిని వద్దనుంచి విదేశాల్లో ఉద్యోగం పేరుతో రూ.7లక్షలు వసూలు చేయగా, శ్రీనగర్ కాలనీకి చెందిన రచ్చ నవిత కుమార్తెకు వైజాగ్‌లోని గీతం యూనివర్సిటీలో ఎంబీ బీఎస్ సీటు ఇప్పిస్తానంటూ రూ.15లక్షలు వసూలు చేశాడు. ఆఫీ సు ఏర్పాటు కోసం అంటూ అనురాధ అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్న రావి గౌతమి వద్దనుంచి రూ.70లక్షలు తీసుకున్న రోహి త్.. వివిధ కారణాలు చెబుతూ కాలయాపన చేశాడు. ఇటీవల గట్టిగా డబ్బులు ఇవ్వాలని కోరగా బాండ్ పేపర్ రాసిచ్చి అక్టోబర్ 25లోగా ఇస్తానంటూ హామీ ఇచ్చాడు. అయితే డబ్బులు ఇవ్వక పోగా ఆఫీసు మూసేసి పరార్ కావడంతో మోసపోయినట్లు గుర్తిం చిన బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయగా చీటింగ్ కేసులు నమోదు చేశారు. రోహిత్ చేతిలో మోసపోయిన బాధితులు వంద ల సంఖ్యలో ఉన్నారని స్థానికులు చెబుతున్నారు. ఈమేరకు పోలీ సులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



అభినందన..

విస్టా ఇంటర్నేషనల్ స్కూల్ స్పోర్ట్స్ మీట్‌లో విజేతలను శనివారం అభినందిస్తున్న భారత మాజీ వాలీబాల్ ప్లేయర్ కిరణ్‌రెడ్డి

కాంగ్రెస్ పాలనతో విసుగెత్తిన ప్రజానీకం

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

బాలాజీనగర్ బీఆర్ఎస్ పార్టీ నేతల సమావేశంలో ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ శిరీషాబాబురావు

కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 26: పదేండ్ల కాలంలో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌ల సహ కారంతో కూకట్‌పల్లి నియోజకవర్గంలో వేలాది కోట్లతో అభివృద్ధి పనులు చేశామని, పది నెలల కాలంలోనే కాంగ్రెస్ పాలనతో ప్రజలు విసుగెత్తిపో యారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో ఎమ్మెల్యే కృష్ణారావు బాలాజీనగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధించిందని, పేదలకు సంక్షేమ ఫలాలు అందాయన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ పర్యవేక్షణలో నగరం విశ్వనగరంగా అభివృ ద్ధిని సాధించిందని, ప్రపంచంలోనే ప్రత్యేక నగరంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. అలాగే కూకట్‌పల్లి నియోజకవర్గంలో వేలాది కోట్ల నిధులను కేటా యించి.. దీర్ఘకాలిక ప్రజా సమస్యల్ని పరిష్కరిం చడం జరిగిందన్నారు. కాలనీలు, బస్తీల్లో నెలకొన్న స్థానిక సమస్యలను పరిష్కరించాలని జీహెచ్ఎంసీ, జలమండలి అధికారుల వద్దకు వెళ్తే.. సమస్యల పరి ష్కారానికి ఒక్క రూపాయి కూడా వెచ్చించడం లేద న్నారు. కాంగ్రెస్ పాలనతో ప్రజలు విసుగెత్తిపోయి.. గతంలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని, భవిష్యత్ జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుం దని ధీమా వ్యక్తం చేశారు. డివిజన్ పరిధిలో ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. స్థానికంగా ప్రజా సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే... ఆ సమ స్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కార్పొరే టర్ పగుడాల శిరీష, మాజీ కార్పొరేటర్ బాబురావు, డివిజన్ అధ్యక్షుడు సీహెచ్.ప్రభాకర్‌గౌడ్, కార్యదర్శి వెంకటేశ్‌చౌదరి, బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, మహిళా నేతలు ఉన్నారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ పేదలకు వరం..

సీఎం రిలీఫ్‌ఫండ్ పేదలకు వరంలాంటిదని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శని వారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మూసాపేట డివిజన్‌కు చెందిన ఎండీ.ఫారుక్‌ద్దీన్‌కు రూ.1లక్షల సీఎం రిలీఫ్‌ఫండ్ ఎల్ఓసీ లెటర్‌ను ఎమ్మెల్యే అందజే శారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు ఉన్నారు.

భూగర్భ మురుగునీటి పైప్‌లైన్ నిర్మించాలి

ఎమ్మెల్యేను కలిసిన ప్రణీత్ ప్రణవ్ ఫ్లోరా సంక్షేమ సంఘం సభ్యులు

ఎమ్మెల్యే కేపీని కలిసి వినతిపత్రం అందజేస్తున్న ప్రణీత్ ప్రణవ్ ఫ్లోరాకాలనీకి చెందిన సంక్షేమ సంఘం సభ్యులు

దుండిగల్, అక్టోబర్ 26 : దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, బైరంపేట్‌లోని ప్రణీత్ ప్రణవ్ ఫ్లోరా కాలనీకి చెందిన సంక్షేమ సంఘం సభ్యులు శనివారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివే కానంద్‌ను పేట్‌బషీరాబాద్‌లోని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా కాలనీలో మంచినీటి సరఫరా పైప్ లైన్ పనులు పూర్తి చేయించినందుకు ధన్యవా దలు తెలిపారు. అదే సమయంలో భూగర్భ మురుగునీటి పైప్‌లైన్ పనులు సైతం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పనులు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షురాలు నాగమణి, ఉపాధ్య క్షులు విజయ్‌భాస్కర్‌రెడ్డి, సభ్యులు బండి శ్రీను, కార్తిక్, రమేష్‌రెడ్డి, శివకుమార్‌రెడ్డి, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసీల అందజేత...

గాజులరామారం సర్కిల్ పరిధిలోని గాజు లరామారం డివిజన్‌కు చెందిన రఫత్‌ఉన్నీసా బేగం, జగద్గిరిగుట్ట డివిజన్ రింగ్‌బస్తీకి చెందిన వెంకటదీక్షిత, కొంపల్లి మున్సిపాలిటీకి చెందిన దేవేందర్ అనారోగ్యంతో బాధపడుతున్నట్లు, చికిత్సకు స్థోమతకు మించి ఖర్చు అవుతుండ టంతో ఆదుకోవాలని బాధితులు ఎమ్మెల్యేను కోరారు. సీఎం సహాయనిధి నుంచి రూ.3ల క్షల 40వేల విలువజేసే ఎల్ఓసీలను మంజూరు చేయించిన పత్రాలను శనివారం తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే లబ్ధి దారులకు అందజేశారు.

రంగారెడ్డినగర్‌లో మౌలిక వసతులు ప్రారంభం

మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేస్తా నని ఎమ్మెల్యే వివేకా నంద్ అన్నారు. రంగారె డ్డినగర్ డివిజన్ ఏపీ హెబీ కాలనీలో సిమెంటు రోడ్లు, ఓపెన్ జిమ్‌ను శనివారం కార్పొరే టర్ విజయశేఖర్‌గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలపై పలు వురు ఎమ్మెల్యేతో ప్రస్తావించగా.. పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. రోడ్డుకోసం రూ.37ల క్షలు, ఓపెన్ జిమ్‌కు రూ.11లక్షలు కేటాయించినట్టు ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు. కార్య క్రమంలో స్థానిక నేతలు, కాలనీవాసులు పాల్గొన్నారు. *– జగద్గిరిగుట్ట, అక్టోబర్ 26*

శ్మశానవాటికలో మౌలిక వసతులు కల్పించాలి

రామారావుపునగర్ శ్మశానవాటికలో పర్యటిస్తున్న కార్పొరేటర్ సబీహాబేగం

అల్లాపూర్,అక్టోబర్ 26 :హిందూ శ్మశాన వాటికల్లో దీపావళి రోజు సమాధుల వద్ద పూజలు చేసేందుకు వచ్చే వారికి మౌలిక వస తులు కల్పించాలని కార్పొరేటర్ సబీహాబేగం అధికారులను ఆదేశించారు. శనివారం రామారావుపునగర్‌లోని హిందూ శ్మశానవాటి కను బీఆర్ఎస్ నాయకులు, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సంద ర్భంగా కార్పొరేటర్ సబీహాబేగం మాట్లా డుతూ.. తల్లిదండ్రుల ఆత్మకుశాంతి చేకూరా లని కోరుతూ దీపావళి రోజు రాత్రి శ్మశానవా టికలో లైట్లు, పిచ్చిమొక్కలను తొలగిం చుట, పెయింటింగ్, నీరు మొదలైన వస తులు కల్పించాలన్నారు. కార్యక్రమంలో బీఆ ర్ఎస్ నాయకులు నాగుల సత్యం, రామ్‌రెడ్డి, వెంకటరమణ, కృష్ణమోహన్, శివశంకర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు పరిశీలన

మియాపూర్ డివిజన్ పరిధిలోని కృషినగ ర్‌లో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పను లను బల్దియా స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ శనివారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రశాంత్‌నగర్, జేపీనగర్, హెచ్ఎంటీ సహా పలు ప్రాంతాల నుంచి జాతీయ రహదారికి చేరుకునేందుకు ఈ దారి ఎంతో కీలకమైం దని, అందుకే శాశ్వత ప్రాతిపదికన నిర్మాణం పూర్తి చేయించామన్నారు. రహదారిని పటి ష్టంగా క్యూరింగ్ పూర్తి చేయాలని, ఇరువై పులా మట్టి పోసి చదును చేయాలని కార్పొ రేటర్ శ్రీకాంత్ పిలుపునిచ్చారు. శ్రీనివాస్, వంశీకృష్ణరెడ్డి, పాపిరెడ్డి, ప్రవీణ్ పాల్గొన్నారు. *–మియాపూర్, అక్టోబర్ 26*

పోలీసు అమరవీ రుల సంస్మరణ దినోత్సవాన్ని పుర స్కరించుకుని శని వారం మాదాపూర్ లోని శిల్పారామం, సైబరాబాద్ పోలీసు కమిషనరేట్‌ల సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ పోలీసు విభాగం, ఇండియన్ మిలిటరీలు 'మిలిటరీ, పోలీసు బ్యాండ్'ల కచేరీలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. *– కొండాపూర్, అక్టోబర్ 26*

కేంద్రం ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా సీపీఎం ర్యాలీ

ర్యాలీలో పాల్గొన్న సీపీఎం నాయకులు,కార్యకర్తలు

దుండిగల్, అక్టోబర్ 26: దేశవ్యాప్తంగా రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తు వుల ధరలను వెంటనే తగ్గించాలని సీపీఎం కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో షాపూర్‌నగర్ రైతు బజార్ నుంచి శుభం హోటల్ వద్ద ఉన్న భవన నిర్మాణ కార్మికుల చౌరస్తా వరకు శనివారం నిరసన ర్యాలీ చేప ట్టారు. ఈ కార్యక్రమంలో సీపీఎం కుత్బుల్లా పూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ పాల్గొని మాట్లాడుతూ.. దేశంలో నిత్యావసర సరుకుల ధరలు రోజురోజుకు పెరుగుతున్నా యని, వాటిని నియంత్రించడంలో బీజేపీ, ఎన్డీఏ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తుందన్నారు. పెరిగిన ధరలతో పేద, మధ్యత రగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే దేశ సంపదను మాత్రం పెద్దపెద్ద కార్పొరేట్ సంస్థలు, అధికారాన్ని అడ్డుపెట్టుకున్న రాజ కీయ పార్టీల నాయకులు ఉమ్మడిగా లూటీ చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు పసుల అంజయ్య, దేవదానం, సత్యం, స్వాతి, ఎండీ.జాకీర్ హుస్సేన్, డి.కరుణాకర్, పార్టీ సీని యర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయం

ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతోపాటు వారి సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, పలు సంక్షేమ సంఘాల ప్రతినిధులు, స్థానిక బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు శంభీపూర్‌లోని ఆయన కార్యాల యంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరగా.. ఆయన సానుకూ లంగా స్పందించారు. *– దుండిగల్, అక్టోబర్ 26*

తండా సమస్యల పరిష్కారానికి కృషి

గోపన్‌పల్లి తండాలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని కేశవ్‌నగర్ ప్రభుత్వ పాఠశాల, గోపన్‌పల్లి తండాలో శేరిలింగంపల్లి సర్కిల్ అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న సమస్యలను కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు. శేరిలింగం పల్లి సర్కిల్ ఈఈ దుర్గాప్రసాద్, డీఈ విశాలాక్షి, ఏఈ రషీద్, వర్క్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్, స్థానిక నాయకులు ప్రకాశ్‌నాయక్, గోవర్ధన్ తది తరులు పాల్గొన్నారు. *– శేరిలింగంపల్లి, అక్టోబర్ 26*

ఉచిత వైద్య శిబిరం

కీర్తి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ గాంధీనగర్‌లో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్పొరేటర్ వెంకటేశ్‌గౌడ్ పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉచిత వైద్య శిబిరం అభినందనీయమని, సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వైద్యులు, సిబ్బంది ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందు లను అందించారు. *– మియాపూర్, అక్టోబర్ 26*

పారిశుధ్య కార్మికులకు బట్టలు పంపిణీ

దీపావళి పండుగను పురస్కరించుకొని శేరిలింగంపల్లి డివిజన్ పరి ధిలోని హుడా ట్రేడ్ సెంటర్ గ్రీన్‌పార్క్‌లో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో జీహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. వాకర్స్ అసోసియేషన్ కన్వీనర్ చౌడిశెట్టి బాలాజీ చేతులమీదుగా కొత్త బట్టలు అందజేశారు. రామాలయ పాలకమండలి సలహాదారుడు శ్రీరామచంద్రమూర్తి, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడి బోయిన రామస్వామియాదవ్, పలువురు శేరిలింగంపల్లి సర్కిల్ పారి శుధ్య సిబ్బంది పాల్గొన్నారు. *–శేరిలింగంపల్లి, అక్టోబర్ 26*

బైక్‌రేసింగ్..40 మందిపై కేసులు

40 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఘటన

శేరిలింగంపల్లి, అక్టోబర్ 26: నాలెజ్డ్ సిటీలోని టీహబ్ ప్రాంతంలో బైక్ రేసింగ్‌లకు పాల్పడుతున్న 40 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన ప్రకారం.. మాదాపూర్ నాలెజ్డ్ సిటీ, టీహబ్, గచ్చిబౌలి ప్రాంతాల్లో ఐటీ రహదారుల్లో శుక్ర వారం అర్ధరాత్రి బైక్ రేసింగులు, రహదారులపై విన్యాసాలు పాల్ప డుతూ భారీ శబ్దంతో ఇతరులను ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు పోలీ సులకు సమాచారం అందింది. దీంతో రాయదుర్గం పోలీసులు బైక్ రేసింగ్‌లకు పాల్పడుతున్న 40 మంది యువకులను అదుపులోకి తీసుకొని 40 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసులు నమోదు చేసి స్వాధీనం చేసుకున్న ద్విచక్ర వాహనాలను ఆర్టీఏ అధికారులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

వాహనదారుల భద్రతే ముఖ్యం

కేపీహెచ్‌బీకాలనీ,అక్టోబర్26:వాహనదారుల భద్రతే లక్ష్యంగా బజాజ్ సంస్థ నూతన వాహనాన్ని అందుబాటులోకి తీసుకొచ్చినట్లు బజాజ్ రీజినల్ మేనేజర్ కల్యాణ్‌రెడ్డి, స్టాలిన్ తెలిపారు.శనివారం కూకట్‌పల్లి ట్రక్‌పార్కింగ్ గ్రౌండ్‌లో బజాజ్ ఆటో లిమిటెడ్ ఆధ్వర్యంలో రూపొం దించిన ఎన్ఎస్ 400బజాజ్ బైక్‌పై అవగాహన కల్పించారు. సంస్థ ప్రతినిధులు మౌర్య, సూర్య,విజయ్‌కుమార్‌రెడ్డి ఉన్నారు.

'నిజాంపేట్' కార్పొరేషన్ కమిషనర్‌గా సాబేర్‌అలీ

దుండిగల్,అక్టోబర్26:నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిష నర్‌గా ఎండీ.సాబేర్‌అలీని ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులను విడు దల చేసింది. ప్రస్తుతం ఆయన ఘట్‌కేసర్ మున్సిపాలిటీ కమిషనర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.నేడో, రేపో ఇక్కడి కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు.

జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణానికి పూర్తి సహకారం అందిస్తా



ఇండ్ల నిర్మాణంతోపాటు పక్కనే ఉన్న స్థలాన్ని మంజూరు చేయించాలని పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీకి వినతిపత్రం ఇస్తున్న ప్రెస్‌క్లబ్, జర్నలిస్టు సంఘం నేతలు, జర్నలిస్టులు

మియాపూర్, అక్టోబర్ 26: చందానగ ర్‌లో జర్నలిస్టుల ఇండ్ల కోసం తన కృషితో కేటాయించిన స్థలంలో ఇండ్ల నిర్మాణానికి పూర్తి తోడ్పాటును అందిస్తానని పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ అన్నారు. పక్కనే ఉన్న స్థలాన్ని సైతం మంజూరు చేయించేలా ప్రభుత్వ పెద్దలు అధికారులతో చర్చిస్తానని హామీ ఇచ్చారు. సమష్టి కృషితో సొంత ఇంటి కలను సాకారం చేసుకునేందుకు ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. చందాన గర్ పరిధిలో సర్వే నంబర్ 174లో జర్నలి స్టుల ఇంటి కోసం కేటాయించిన స్థలంలో ఇండ్ల నిర్మాణంతో పాటు పక్కనే సర్వే నంబరు 152లో ఉన్న ఎకరం స్థలాన్ని సైతం కేటాయించేలా కృషి చేయాలని కోరుతూ శేరి లింగంపల్లి ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో గాంధీని ప్రెస్ క్లబ్ సహా జర్నలిస్టు సంఘం నేతలు శని వారం ఆయన నివాసంలో కలిసి విన్నవిం చారు. ఈ మేరకు టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పైళ్ల విఠల్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్, జిల్లా ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్య క్షుడు ఉప్పరి శేఖర్ సాగర్‌ల ఆధ్వర్యంలో వివిధ కరులు ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం సమ ర్పించారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర, జిల్లా నాయకులు, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ప్రతినిధులు, టెంజు నేతలు పాల్గొన్నారు.

– సీఎం సహాయ నిధి పథకం పేదలకు ఎంతో భరోసాను కల్పిస్తున్నదని పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ అన్నారు. హఫీజ్‌పేట్ డివి జన్ ఓల్డ్ హఫీజ్‌పేట్‌కు చెందిన వహీద్ అలీకి అత్యవసర వైద్య చికిత్సకు సీఎం సహాయనిధి ద్వారా రూ.2.5లక్షల ఆర్థిక సాయం మంజూరు పత్రాన్ని పీఏసీ చైర్మన్ గాంధీ బాధిత కుటుంబానికి శనివారం తన నివా సంలో అందించారు.

–శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని స్ప్రింగ్ వ్యాలీకి చెందిన ప్లాట్ యజమానుల సంఘం నూతన కార్యవర్గం పీఏసీ చైర్మన్ గాంధీని శని వారం ఆయన నివాసంలో మర్యాదపూర్వ కంగా కలుసుకున్నది. సంఘం అధ్యక్షులు రత్నప్రసాద్, ఉపాధ్యక్షులు గుమ్మడి సాయిచ